క్లుప్తంగా

క్యాన్సర్ రోగులకు శుభవార్త

ఆధునిక మందులతో బహుళ ప్రయోజనం



గుంటూరు మెడికల్: క్యాన్సర్ చివరి దశలో (అడ్వాన్స్‌డ్ స్టేజ్) వారికి సైతం బాగా ఊరట కల్పించేలా అత్యాధునిక మందులు ఈ ఏడాది అందుబాటులోకి వచ్చాయని ప్రముఖ సర్జికల్ క్యాన్సర్ వైద్య నిపుణులు, ఒమెగా హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.జి.నాగకిశోర్ తెలిపారు. ఒమేగా హాస్పిటల్స్ గుంటూరు ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఆధునిక వైద్య పద్ధతులపై వైద్యులకు శనివారం నిరంతర వైద్య విద్య కార్యక్రమాన్ని (సీఎంఈ) గుంటూరులోని హోటల్ ఐటీసీలో శనివారం నిర్వహించారు. సదస్సులో డాక్టర్ నాగకిశోర్ మాట్లాడుతూ మందులతోపాటు ఈ ఏడాది రొమ్ము క్యాన్సర్‌లో ఆధునిక ఇమ్యూనోథెరపీ, కీమో థెరపీ అందుబాటులోకి వచ్చినట్లు వెల్లడించారు. రేడియేషన్‌ను ఏ దశలో ఉన్నవారికి ఏవిధంగా ఇవ్వాలనే అంశంపై కూలంకుషంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలకు చెందిన సుమారు 60 మంది క్యాన్సర్ వైద్య నిపుణులుపాల్గొన్నారు.

మహిళకు తోపుడు బండి వితరణ



గుంటూరు మెడికల్: భర్త చనిపోయి ఏ ఆధారం లేని నగరంలోని డీఎస్ నగర్ 12వ లైనుకు చెందిన శ్రీలక్ష్మికి శనివారం గుంటూరు కోవిడ్‌ఫైటర్స్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు తోపుడు బండిని అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకుడు పఠాన్ అల్లాబక్షు మాట్లాడుతూ జీవనోపాధి కోసం, పిల్లల పోషణకు శ్రీలక్ష్మి తమ ట్రస్టును ఆశ్రయించినట్లు చెప్పారు. ట్రస్టు సభ్యుల అభ్యర్థన మేరకు ఫోటోగ్రాఫర్ క్రోసూరి సురేష్ కుమార్ స్పందించి ఆమెకు తోపుడు బండిని అందజేసినట్లు చెప్పారు. ట్రస్టు ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ట్రస్టు సేవల్ని వినియోగించుకోవాలనుకునేవారు 8143222456, 9397602553 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

రేపు ఆచార్య అప్పాజోస్యుల జన్మదినోత్సవ సభ

గుంటూరు వెస్ట్: ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం 6:30 గంటలకు స్థానిక లక్ష్మీపురంలోని త్యాగరాజ సాంస్కృతిక సంఘంలో సన్మానంతో పాటు గ్రంథావిష్కరణ నిర్వహించనున్నట్లు 'సంస్కృతి' సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు సర్రాజు బాలచంద్ర శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందిన అప్పాజోస్యులను సత్కరించుకోవడం తమ అదృష్టమన్నారు. ఈ సందర్భంగా అప్పాజోస్యుల రచించిన వసుంధరావృత్త తారావళి గ్రంథావిష్కరణ, కవి మోదుగుల రవికృష్ణ రచించిన సారస్వత భాస్కర సన్మాన సంచికను ఆవిష్కరిస్తారని తెలిపారు. తెలుగు విశ్వవిద్యాలయ మాజీ ఉప సంచాలకులు అనుమాండ్ల భూమయ్య, రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు తదితర ప్రముఖులు హాజరవుతారని బాలచంద్ర పేర్కొన్నారు.

త్వరలో పెరగనున్న హమాలీల రేట్లు

కొరిటిపాడు: స్థానిక మిర్చి యార్డులో శనివారం చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ అధ్యక్షతన ఉన్నత శ్రేణి కార్యదర్శితో పాటు ఎగుమతి, ముఠా కార్మికుల సంఘాలతో సమావేశం నిర్వహించారు. రెండేళ్లకు ఒకసారి హమాలీ రేట్లు పెంపుదల ఆనవాయితీగా ఉందని, ప్రస్తుతం కాల పరిమితి ముగిసిందని సమావేశంలో కార్మికుల సంఘాల నేతలు తెలియజేశారు. హమాలీ రేట్లు పెంపుదలపై చర్యలు కొనసాగుతున్నాయని, త్వరలో పెరగనున్నాయని రాజనారాయణ తెలిపారు.

డేటా సైంటిస్ట్‌లకు ఉజ్వల భవిష్యత్



చేబ్రోలు: డేటా సైంటిస్ట్‌లకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెన్నైలోని డీఎస్‌ఈజీ టెక్ మెడోస్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, డేటా సైంటిస్ట్ ఈడీ బూబలన్ తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీలో ఎండ్ టు ఎండ్ డేటా సైన్స్ అనే అంశంపై రెండు రోజుల జాతీయస్థాయి వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమం శనివారం నిర్వహించారు. బూబలన్ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ–కామర్స్, ఐటీ రంగ సంస్థల్లో డేటా సైంటిస్ట్‌ల కొరత ఉందని చెప్పారు. మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ప్రాబబిలిటీ వంటి స్పెషలైజేషన్లు చదివి స్టాటిస్టికల్ అనాలిసిస్ సిస్టమ్, హడూప్ వంటి తదితర సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లలో శిక్షణ పొందితే డేటా సైంటిస్ట్ నైపుణ్యాలు సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. డేటా సైంటిస్ట్ వినోత్ కుమార్ మాట్లాడుతూ మేథమేటిక్స్, స్టాటిస్టిక్స్ రంగాలలో పరిశోధనలు పెరిగినట్లైతే మానవాళికి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వివరించారు.

సీఆర్ నగర్‌లో డాక్టర్ వైఎస్సార్ విగ్రహావిష్కరణ



విగ్రహావిష్కరణలో ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త కిరణ్‌కుమార్, నగర మేయర్ కావటి తదితరులు

గుంటూరు రూరల్: చౌడవరంలోని సీఆర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ విగ్రహాన్ని శనివారం వైఎస్సార్ సీపీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ రైతు బాంధవుడు, విద్య వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహానాయకుడు, నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్న నేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి అని పేర్కొన్నారు. ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో ప్రతి కుటుంబాన్నీ ఆర్థికంగా అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ మాట్లాడుతూ జగనన్న ఆశీస్సులతో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ప్రజలంతా తనను ఆశీర్వదించాలని కోరారు. నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు మాట్లాడుతూ 26వ డివిజన్ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. స్థానిక కార్పొరేటర్ శ్యామల వెంకటరమణాదేవి ఎప్పటికప్పుడు డివిజన్ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేస్తూనే ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏరువ సాంబిరెడ్డి, శ్యామల బ్రహ్మారెడ్డి, ఆర్ అండ్ బీ కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరి, మిర్చి యార్డు డైరెక్టర్ బి. వెంకటేశ్వరరావు(ఇంద్ర), క్లస్టర్ కన్వీనర్లు ఏటుకూరి విజయసారథి, దుగ్గెంపూడి బాల అంజిరెడ్డి, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

అన్నదాన సమాజం అభివృద్ధికి రూ.కోటి మంజూరు



నిధుల మంజూరు పత్రాన్ని వసంత్, శ్రీనివాసరావుకు అందజేస్తున్న ఎమ్మెల్యే గిరిధర్

గుంటూరు ఎడ్యుకేషన్: అమరావతి రోడ్డులోని 111 ఏళ్ల చరిత్ర కలిగిన అన్నదాన సమాజాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.కోటి విడుదల చేసినట్లు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ తెలిపారు. బృందావన్ గార్డెన్స్‌లోని కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే గిరిధర్‌రావును అన్నదాన సమాజ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోకల వసంత్, కార్యనిర్వహణాధికారి గుర్రం శ్రీనివాసరావు కలిశారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయించినందుకు ఆయనకు శాలువా కప్పి, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వసంత్ మాట్లాడుతూ దేవదాయ శాఖ ఆధీనంలోని అన్నదాన సమాజాన్ని వితంతులైన మహిళలకు ఆశ్రయం కల్పించడంతో పాటు పేదలకు నిత్య అన్నదానం చేసేందుకు స్వాతంత్ర్య సమరయోధుడు కొండా వెంకటప్పయ్య స్థాపించారని వివరించారు. వందేళ్లకు పైబడటంతో శిథిలావస్థకు చేరిందని తెలిపారు. సమస్యను ఇటీవల ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన ప్రభుత్వం నుంచి నిధుల్ని విడుదల చేయించారని చెప్పారు. ఈ సందర్భంగా సీజీఎఫ్ నుంచి విడుదల చేసిన నిధులకు సంబంధించిన ఆర్డర్ కాపీని ఎమ్మెల్యే గిరిధర్ వారికి అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జేసీ రాజకుమారి

గుంటూరు వెస్ట్. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం క్యాలెండర్‌ను జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి శనివారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పద్మావతి మాట్లాడుతూ ప్రభుత్వ సెలవులతో పాటు ఐచ్ఛిక సెలవులు కూడా క్యాలెండర్‌లో పొందుపరిచామని తెలిపారు. జేసీ రాజకుమారి ఆవిష్కరణలో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా, మహిళా నేతలు హేమలత, జి.వి. రమణ, నాగమల్లేశ్వరి, లలిత కుమారి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల డైరీలు ఆవిష్కరణ



ఆపస్ క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో పి. శైలజ



యూటీఎఫ్ కేలండర్, డైరీని ఆవిష్కరిస్తున్న డీఈవో శైలజ, నాయకులు

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ విద్యారంగాభివృద్ధికి ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.శైలజ సూచించారు. శనివారం తన కార్యాలయంలో యూటీఎఫ్ నూతన సంవత్సర కేలండర్, డైరీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన విద్యాసంవత్సరంలో విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి. ఆదిలక్ష్మి, ఎం. కళాధర్, జిల్లా సహాధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు, ఏ.ఎల్. శివపార్వతి, కోశాధికారి దౌలా, కార్యదర్శులు సీహెచ్. ఆదినారాయణ, జి. వెంకటేశ్వరరావు, ఎం. గోవిందయ్య. ధనలక్ష్మి, ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.కోటిరెడ్డి, కె.ప్రేమ్‌కుమార్, కె. ప్రభూజీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘ (ఆపస్) నూతన సంవత్సర క్యాలండర్, డైరీని డీఈవో పి.శైలజ ఆవిష్కరించారు. డీఈవో కార్యాలయంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆపస్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పి.పద్మ, గుంటూరు జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. బాలచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డి. శ్రీనివాస్, జిల్లా కోశాధికారి ఎస్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

'దిశా' కేసుల్ని త్వరితగతిన పరిష్కరించాలి: ఎస్పీ



బాధితులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్

నగరంపాలెం: దిశా పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులపై దృష్టి సారించి, దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హాఫీజ్ ఆదేశించారు. దిశా పోలీస్‌స్టేషన్ (పీఎస్)ను శనివారం ఆయన తనిఖీ చేశారు. పెండింగ్ కేసులపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ వద్ద బాధితులతో ఎస్పీ మాట్లాడారు. ఏ సమస్యపై వచ్చారు.. స్టేషన్ పోలీసు అధికారులు ఎలా స్పందించారనే అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదిదారుల సమస్యల్ని త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారుల్ని ఎస్పీ ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా మెలగాలని సూచించారు. ప్రతి అర్జీని రిజిస్టర్‌లో నమోదు చేసి రశీదు అందించాలని చెప్పారు. న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలని తెలిపారు. రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో కళాశాలలు, పాఠశాలలు వద్ద దిశా చట్టం, యాప్‌పై అవగాహన కల్పించాలని చెప్పారు. విజిబుల్‌గా ఉండేలా దిశా వాహనాలను నడిపి మహిళలకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట తూర్పు సబ్ డివిజన్ ఏఎస్పీ నిచికేత్ షెల్కే, సీఐ నరేష్‌కుమార్, ఎస్‌బీ సీఐ ఎస్.వి.రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.

రేపు తక్కెళ్లపాడులో బజరంగ్ నేత్రజ్యోతి కళ్లజోళ్ల పంపిణీ



బజరంగ్ ఫౌండేషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ

పెదకాకాని: దృష్టిలోపం సమస్య మాత్రమే కాదు.. మనిషికీ ప్రపంచానికీ మధ్య అడ్డుగోడ వంటిదని, దీన్ని పటాపంచలు చేసేందుకు బజరంగ్ ఫౌండేషన్ నేత్రజ్యోతి పేరుతో నిర్విరామ కృషిని కొనసాగిస్తున్నామని వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ శనివారం తెలిపారు. లోకం చూడగలిగే అవకాశం దేవుడు అందరికీ ఇచ్చినా అనేక కారణాలతో పలువురు కంటి సంబంధిత లోపాలతో సతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక స్తోమత లేని వెనుకబడిన వర్గాల ప్రజలు కంటి సమస్యలతోనే జీవితాన్ని ఈడుస్తుండగా, మరికొందరు వైద్యంపై సరైన అవగాహన, చికిత్స విధానాల గురించి తెలియక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఈ పరిస్థితుల్ని అధ్యయనం చేసిన బజరంగ్ నేత్రజ్యోతికి శ్రీకారం చుట్టిందని వివరించారు. పేదల మనోభావాల్ని కూడా పరిగణలోకి తీసుకుని, ఎక్కడ ఉండే వారికి అక్కడే, వారి ముంగిటకు నేత్రజ్యోతి శిబిరాల ద్వారా వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారి గ్రామంలోనే కళ్లజోళ్లను కూడా అందిస్తున్నట్లు చెప్పారు. డిసెంబరు 27న పెదకాకాని మండలంలోని తక్కెళ్లపాడులో బజరంగ్ జగన్నామ సంక్షేమ సంగమంలో భాగంగా నిర్వహించిన నేత్ర జ్యోతి శిబిరంలో అవసరమైన వారికి వారి లోపం ఆధారంగా వ్యక్తిగత కళ్లజోళ్లను సిద్ధం చేశామని పేర్కొన్నారు. జనవరి 1వ తేదీ సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకూ తక్కెళ్లపాడులో కళ్లజోళ్లను పంపిణీ చేస్తామని మురళీకృష్ణ తెలిపారు. ఆయా గ్రామాల్లో అందుబాటులో ఉండి కళ్లజోళ్లను పొందాలని ఆయన సూచించారు.

ఐకమత్యంలోనే కాపుల హక్కుల సాధన



పాత గుంటూరు: గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో తెలగ, బలిజ, కాపు (టీబీకే) జేఏసీ, కాపు రాజకీయ చైతన్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మన ఓట్లు–మన సీట్లు పేరుతో కాపు రాజకీయ భవిష్యత్ కార్యచరణపై చైతన్య సదస్సు నిర్వహించారు. సభకు జేఏసీ నాయకులు దాసరి రాము అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయంగా కాపుల్లో చైతన్యం రావాలన్నారు. మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, చందు సాంబశివరావు మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కాపులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. డేగల ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాపు సంఘాలు ఏకమై తమ సత్తా చాటే సమయం దగ్గర పడిందని పేర్కొన్నారు. కాపునాడు జేఏసీ అధ్యక్షులు అమ్మ శ్రీనివాస్, పాకనాటి రమాదేవి మాట్లాడుతూ రాజకీయ పార్టీలు అన్ని కాపుల ప్రాధాన్యతను గుర్తించి రాజకీయంగా తగిన స్థానాన్ని కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కాపు రాజకీయ చైతన్య వేదిక నాయకులు బొక్కిసం శివరామ్, మేకల బాబూరావు, కఠారి శ్రీనివాసరావు, డాక్టర్ విశ్వేశ్వరరావు, మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ, ఉగ్గిరాల సీతారామయ్య, యరగ్రోపు నాగేశ్వరావు, వడ్రాణం మార్కండేయులు, వడ్రాణం హరిబాబు, మిరియాల గోపీకుమార్, శనక్కాయల ఉమాశంకర్, మలిశెట్టి సుబ్బారావు, కన్నా రజిని, డాక్టర్ అన్వేష్, బొబ్బిలి రామారావు, కొప్పరాజు మారుతీ కిశోర్, మెల్లం సైదయ్య పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు పోటీ చేసే అవకాశం కల్పించాలి



నగరంపాలెం: బ్రాడీపేటలోని ఓ హోటల్‌లో ఏపీ రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల నాయకుల సమావేశం శనివారం నిర్వహించారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు బ్రాహ్మణులకు చట్ట సభలకు పోటీ చేసేలా అవకాశం కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. త్వరలో జిల్లా నియోజకవర్గ బ్రాహ్మణ సంఘాలతో ఐక్యవేదికను విజయవాడలో నిర్వహించనున్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు కొప్పవరపు బలరామకృష్ణమూర్తి, ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్, సి.రఘురామయ్య, కాకుమాను సిద్ధాంతి, తుళ్లూరు ప్రకాష్, బృందావనం వెంకటరమణ దీక్షితులు, నందిరాజు పాండురంగారావు, సభ్యులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ కుటుంబానికి చెక్కుల పంపిణీ



చెక్కులు అందిస్తున్న జిల్లా ఏఎస్పీ సుప్రజ

నగరంపాలెం: పెదకాకాని పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా పని చేస్తున్న కె.శివశంకర్‌సింగ్ అనారోగ్యంతో గత నెలల్లో మృతి చెందారు. ఈ క్రమంలో విడో/ఫ్లాగ్ ఫండ్ కింద మంజూరైన రూ. 75 వేల విలువైన చెక్కులను శివశంకర్‌సింగ్ కుమార్తె జ్యోతిశ్రీకి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ (డీపీవో) ఆవరణలో ఏఎస్పీ కె.సుప్రజ (పరిపాలన) అందించారు. కార్యక్రమంలో డీపీవో ఏవో వరలక్ష్మి, సెక్షన్ సూపరింటెండెంట్ రమాదేవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడి మృతి

చింతపల్లి : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మృతి చెందాడు. గుంటూరుకు చెందిన కందుల మురళీకృష్ణ(30) కొంతకాలంగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ అక్కడే ఉంటున్నాడు. శుక్రవారం స్నేహితురాలు జెస్సీతో కలిసి స్కూటీపై స్వగ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యలో నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వింజమూరు సమీపంలోకి రాగానే వీరి స్కూటీ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న మురళీకృష్ణతో పాటు జెస్సీకి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల్ని స్థానికులు మాల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా ..అక్కడ చికిత్స పొందుతూ మురళీకృష్ణ శనివారం మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మృతుడి బంధువు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు చింతపల్లి ఏఎస్ఐ చంద్రారెడ్డి తెలిపారు.

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ప్రజాభిప్రాయం సేకరిస్తున్న నూరిఫాతిమా

పట్నంబజారు: తూర్పు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నూరి ఫాతిమా చెప్పారు. నియోజకవర్గంలోని 13వ డివిజన్ గుంట ఫ్యాక్టరీ రోడ్డులో శనివారం 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూరిఫాతిమా మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా 98శాతం అభివృద్ధి పనులు చేశారన్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకూరి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నేతలు మద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జి.నాగేశ్వరరావు, మురళి, రమణ కుమార్ పాల్గొన్నారు.

● జగనన్న విద్యా కానుక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 10వ తరగతి విద్యార్థులకు అందిస్తున్న ఫ్రీ స్టడీ మెటీరియల్‌ను శనివారం ఆర్టీసీ బస్టాండ్ దగ్గరున్న ప్రభుత్వ ఉర్దూ బాలుర పాఠశాలలో పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా షేక్ నూరిఫాతిమా పాల్గొని విద్యార్థులకు అందజేశారు.

అంతర్గత డ్రెయిన్లలోనూ పూడికతీత పనులు చేపట్టాలి



రేట్ పేయర్స్ అసోసియేషన్ నాయకులతో సమావేశమైన నగరపాలక సంస్థ అధికారులు

నెహ్రూనగర్: నగర అంతర్గత డ్రెయిన్లలోనూ పూడికతీత పనుల్ని ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు సమన్వయంతో పూర్తిస్థాయిలో చేపట్టాలని రేట్ పేయర్స్ అసోసియేషన్ సభ్యులు నగరపాలక సంస్థ అధికారుల్ని కోరారు. కమిటీ సభ్యులు శనివారం నాజ్ సెంటర్ ఎల్ఎల్ఆర్ వాటర్ ట్యాంకుల్లో ఈఈ కోటేశ్వరరావు, శానిటరీ సూపర్‌వైజర్ ఆయుబ్ ఖాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హిదయతుల్లాతో డ్రెయిన్లలో పూడికతీత, తాగునీటి సరఫరాపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని ప్రధాన డ్రెన్లలో పూడిక ఈ ఏడాది బాగా తీశారని, అదే విధంగా అంతర్గత డ్రెయిన్లలో కూడా చేపట్టాలని కోరారు. పూడికతీత పనుల్ని సమగ్రంగా చేపట్టకపోతే మురుగు నిలిచి, దోమలు పెరిగి ప్రజారోగ్యానికి భంగం కలిగే ప్రమాదం ఉందని తెలిపారు. తాగునీటిలో క్లోరిన్‌ను తగు మోతాదులో కలపాలని సూచించారు. అనంతరం నాలా యంత్రాలు, రిజర్వాయర్‌లో క్లోరిన్ శాంపిల్స్‌ను పరిశీలించారు. సమావేశంలో కమిటీ సభ్యులు పరంధామయ్య, నారాయణరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

సందడిగా ఎంసీఏ పూర్వ విద్యార్థుల సమావేశం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 1995 – 1998 బ్యాచ్ ఎంసీఏ విభాగ విద్యార్థుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య కె. గంగాధరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఏఎన్‌యూ పూర్వ విద్యార్థులు ఏ దేశంలో ఉన్నా యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. విదేశాలలో ఉన్న అవకాశాలు, అంతర్జాతీయ ప్రమాణాల మేరకు నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన ఆవశ్యకతను ప్రస్తుత విద్యార్థులకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంసీఏ విశ్రాంత అధ్యాపకులు సత్య ప్రసాద్, కృష్ణ ప్రసాద్, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా మాజీ అధ్యక్షుడు ఆచార్య త్రిమూర్తి, ఆచార్య రమేష్ బాబు, వరల్డ్ బ్యాంక్ అధికారి వి.వి.ఎస్ ప్రసాద్, నేషనల్ ఇన్ఫర్మాటిక్ సెంటర్ అధికారి సురేష్, ఐటీ నిపుణులు కమలాకర్ (అమెరికా) సత్య సురేష్ (సింగపూర్), ఏఎన్‌యూ కామర్స్ అధ్యాపకులు ఆచార్య శివరామప్రసాద్ పాల్గొన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగ అభివృద్ధికి సాయం చేస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.

వియత్నాం బుద్ధిస్ట్ యూనివర్సిటీతో ఎంవోయూ

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బుద్ధిజం విభాగం, వియత్నాం బుద్ధిస్ట్ యూనివర్సిటీల మధ్య శనివారం అవగాహనా ఒప్పందం జరిగింది. వియత్నాంలోని బుద్ధిస్ట్ యూనివర్సిటీలో ఈనెల 25, 26 తేదీల్లో జరిగిన రెండవ కంబోడియా లాటిస్, వియత్నాం బుద్ధిస్ట్ ఇంటర్నేషనల్ శిఖరాగ్ర సమావేశంలో ఏఎన్‌యూ బుద్ధిజం విభాగాధిపతి ఆచార్య ఎల్. ఉదయకుమార్ పాల్గొన్నారు. 'బుద్ధిస్ట్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ న్యూ వాయిస్ ఇన్ రెస్పాన్స్ టు ది ఎన్విరాన్మెంటల్ క్రైసిస్' అనే అంశంపై ప్రసంగించారు. ఈ సదస్సులో వియత్నాం బుద్ధిస్ట్ యూనివర్సిటీ వైస్ రెక్టర్ ప్రొఫెసర్ ట్రిచ్ న్హత్ టు, ఏఎన్‌యూ బుద్ధిజం విభాగాధిపతి ఆచార్య ఉదయ్ కుమార్ ఎంవోయూ పత్రాలను మార్చుకున్నారు. ఇందులో భాగంగా బౌద్ధ శాస్త్రంలో సంయుక్తంగా పరిశోధనలు నిర్వహించానున్నారు. ఎంవోయూ పత్రాలను ఆచార్య ఉదయకుమార్ శనివారం ఏఎన్‌యూ వీసీ ఆచార్య పి. రాజశేఖర్‌కు అందజేశారు.

నగరంలో ముదిరాజుల చైతన్య రథయాత్ర



చైతన్య రథయాత్రను ప్రారంభిస్తున్న నారాయణ ముదిరాజ్

నెహ్రూనగర్: రాజకీయాలకు అతీతంగా సమర్థ ముదిరాజు సమాజాన్ని నిర్మించడమే ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. నారాయణ ముదిరాజ్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా గుంటూరులో 'రేపటి తరం కోసం నేటి ప్రయత్నం' పేరిట ముదిరాజ్ చైతన్య రథయాత్ర చుట్టుగుంట నుంచి ప్రారంభించి, స్వర్ణభారతీ నగర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజులు రాజ్యాధికారానికి దూరంగా ఉంటున్నారని, వారిని చైతన్య వంతులనూ చేస్తూ రాజ్యాధికారానికి దగ్గర చేసేందుకు చైతన్య రథయాత్ర ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.ముదిరాజులంతా సమష్టిగా ఏకమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేసినప్పుడే మేలు జరుగుతుందని సూచించారు. కార్యక్రమంలో మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లిబోయిన రాజు, సంఘ నాయకులు ఏడుకొండలు, సాంబశివరావు పాల్గొన్నారు.

సందడిగా లయోలాలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

గుంటూరు రూరల్: లయోలా స్కూలులో విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థానాల్ని అధిరోహించిన విద్యార్థులు ఏటా కలుసుకుని వేడుకలు చేసుకోవడం సంతోషకరమని లయోలా పాతశాల సుపీరియర్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ పోతిరెడ్డి ఆంథోని తెలిపారు. నల్లపాడులోని లయోలా పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలని మరిచిపోకుండా, ఏటా వచ్చి నేటి విద్యార్థులకు ఎన్నో మార్గదర్శకాల్ని అందిస్తున్న పూర్వ విద్యార్థుల్ని అభినందించారు. ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ బి. సురేష్‌కుమార్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని పాఠశాలకు కేటాయించి విద్యార్థులు అభ్యున్నతికి కృషి చేయడం సంతోషకరమని తెలిపారు.